
https://vijayamdaily.com
# విజయం
పేజీలు :
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం / ఏప్రిల్ 08 / 2023
https://vijayamdaily.com






# 'పాలేరు'కు తమ్మినేని

## సీపీఎంకు కేటాయిస్తే కలిసి పనిచేసేందుకు సీపీఐ సిద్ధం

- కసరత్తు ప్రారంభించిన కమ్యూనిస్టులు
- స్పష్టం చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
- బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వకపోయిన పోటీ చేసేందుకు సీపీఎం సై
- నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నతమ్మినేని
- ఊరూరా కార్యక్రమాలు.. ప్రజల్లోకి వెళ్లేందుకు కసరత్తు
- అయోమయంలో గులాబీ దళం

6లో..

పాలేరు నియోజకవర్గం రేసులో కమ్యూనిస్టులు సై అంటున్నారు.. అందుకు కావాల్సిన కసరత్తులో నిమగ్నమైయ్యారు.. కాలుదువ్వుతూ కదం తొక్కుతున్నారు.. పొత్తులున్నా లేకపోయిన పాలేరులో పోటీ చేసేది చేసేదే అంటూ స్పష్టం చేస్తున్నారు.. సీపీఎం పోటీ చేస్తే సీపీఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపి ఎన్నికల్లో భాగస్వామ కూటమిగా అడుగులేసే అవకాశం ఉంది.. పొత్తుల బందంలో టిక్కెట్ బంధి అయితే బంధాన్ని తెంచుకునేందుకు సీపీఎం సిద్ధమైనట్లు సమాచారం. అలా సర్వం సిద్ధమైన సీపీఎం పార్టీ.. రాబోయే ఎన్నికల బరిలో తమ్మినేని తన భవిష్యత్ ను తెల్చుకునే పనిలో నిమగ్నమైయ్యారు. తాడోపేడో తెలుసుకునే ఆలోచనలో ఉన్న కమ్యూనిస్టులు అవసరమైతే ప్రతిపక్ష పార్టీలన్నింటిని కలుపుకుని పోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. పాలేరు పై కన్నేసిన కమ్యూనిస్టుల అంశంపై 'విజయం' పత్రిక అందించే ప్రత్యేక కథనం..

### బండి సంజయ్
# టెర్రరిస్టుకంటే ప్రమాదం

- పార్లమెంట్ చరిత్రలో ఇవి చీకటి రోజులు
- బీజేపీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులం కలిసి పనిచేస్తాం
- త్వరలో రాష్ట్రంలో సీపీఐ బస్సు యాత్ర
- ప్రధాని పర్యటనను అందరు నిరసించాలి
- లీకేజిలపై సిటింగ్ జడ్జితో విచారణ
- సమిష్టిగా వామపక్ష కార్యాచరణ
- మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు

6లో..



https://vijayamdaily.com

# విజయం

పేజీలు :

• అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

శనివారం / ఏప్రిల్ 08 / 2023

https://vijayamdaily.com





## ప్రధానికి భట్టి సవాల్..!

### విలేకర్ల సమావేశంలో ప్రధానికి 30 ప్రశ్నలను సంధించిన సీఎల్పీ నేత

- ఏ ఒక్కదానికైనా సమాధానం చెప్పగలరా..? అంటూ ప్రశ్నించిన భట్టి విక్రమార్క
- తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్.. నాశనం చేస్తుంది బీజేపీ, బీఆర్ఎస్
- తెలంగాణ బాగుపడాలంటే కాంగ్రెస్ రావాలన్న భట్టి

2లో..

(ఖమ్మం ప్రతినిధి/మంచిర్యాల -విజయం న్యూస్)

ప్రధాన నరేంద్రమోడీ శనివారం తెలంగాణకు వస్తున్న సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నల వర్షంకురిపించారు. దేశప్రధానికి 30 ప్రశ్నలు అంటూ ప్రశ్నలతో కూడిన లేఖను ఆయన విడుదల చేశారు. ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పిన పర్వాలేదన్నారు. ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలో పాదయాత్ర కొనసాగుతున్న తరుణంలో అక్కడే ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో

## సింగరేణి తెలంగాణ గుండెకాయ

- బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- తెలంగాణా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిస్తాం
- ప్రధాని మాటకే దిక్కులేకపోతే ఎలా?
- పార్లమెంట్ సాక్షిగా కేంద్రం అబద్దాలు
- మహాధర్నాలను విజయవంతం చేయాలన్న ఖమ్మం ఎంపీ నామా పిలుపు

4లో..



ఖమ్మం, ఏప్రిల్ 07 (విజయం న్యూస్) :

సింగరేణి ప్రైవేటీకరణ పై కేంద్రం వెనక్కి తగ్గకపోతే తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో మరో మహెూద్యమాన్ని లేవదీస్తామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలోని సత్తుపల్లి బ్లాక్-3, పెనగడప,శ్రావనపల్లి గనులను వేలం వేసేందుకు ఇచ్చిన నోటిఫికేషన్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సింగరేణి కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. 2022,నవంబర్12న రామగుండం పర్యటన సందర్భంలో



## శ్రీకాళహస్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి..ఆరు మందికి తీవ్ర గాయాలు

### అందరు కొత్తగూడెం జిల్లా ఆశ్వాపురంకు చెందిన వారే

శ్రీకాళహస్తి రూరల్/మణుగూరు/ ఏప్రిల్ 7(విజయం న్యూస్):

శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లె సమీపంలో శుక్ర వారం వేకువ జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంకు చెందిన బొజ్జా కోటేశ్వరరావు (47) మృతి చెందగా... ఇదే గ్రామానికి చెందిన కొప్పుల శ్రీనివాసరావు (47), కొప్పుల నాగమణి (37), కొప్పుల యామిని (17), పెద్ది తరుణ్ (20), కొప్పుల ధనుష్ (19), కొప్పుల విష్ణు (14) అనే వారు గాయపడ్డారు. వీరందరూ ఐదు మంది ఒకే కుటుంబానికి చెందిన వారు. మృతి చెందిన కోటేశ్వరరావు కూడా వీరికి బంధువే. 3లో..

### రైతులకు అండగా నిలిచేది

## కాంగ్రెస్ ప్రభుత్వమే

- అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం
- ఆడబిడ్డలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ మంజూరు చేస్తాం
- ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం చేసి నిరూపించుకుంటాం
- హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు
- తిరుమలాయపాలె మండలంలో కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర

2లో..





## భద్రాద్రి జిల్లాకు జాతీయ స్థాయి పురస్కారం..

### - జిల్లా కలెక్టర్ అనుదీప్

3లో..

(భద్రాద్రికొత్తగూడెం-విజయం న్యూస్)

చుంచుపల్లి మండల పరిధిలోని గౌతం పూర్ పంచాయతికి జాతీయస్థాయిలో హెల్దీ పంచాయతి అవార్డు రావడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. 9 అంశాలలో అవార్డులు ఎంపిక ప్రక్రియ జరిగిందని, వాటిలో హెల్దీ పంచాయతి విభాగంలో గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో మొదటి స్థానం లభించినట్లు చెప్పారు. పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, పచ్చదనం పెంపొందించుటకు చేపట్టిన చర్యలు, మురుగునీరు నిర్వహణ తదితర అంశాలపై చేసిన కృషికి జాతీయ స్థాయిలో లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు.

# ప్రధానికి భట్టి సవాల్

**మొదటి పేజీ తరువాయి..**

తగినంత బలం లేకపోయినా తెలంగాణ బిల్లును పాస్ చేసి తెలంగాణ ఇవ్వడం జరిగిందని, ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన బిల్లును పాస్ చేసినప్పుడు ఈ ప్రాంతంలోని వెనుకబాటుతనాన్ని పరిగణలోకి తీసుకుని పెద్ద ఎత్తున కొన్ని ప్రత్యేక రాయితీలు ఇందులో పొందుపర్చడం జరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు. తరువాత కాలంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక..తెలంగాణను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా పార్లమెంట్ సాక్షిగా పాసైన ఏపీ రీ ఆర్గనైజేషన్ బిల్లులో తెలంగాణ కోసం ప్రత్యేకంగా పోందుపర్చిన హక్కులను తొమ్మిదేళ్లుగా నరేంద్రమోదీ అమలు చేయకుండా, రాష్ట్రానికి అన్యాయం చేస్తూ రావాల్సిన హక్కులు రాకుండా అడ్డు పడిన విషయం వాస్తవమా? కాదా? అని ప్రశ్నించారు. తొమ్మిదిన్నరేళ్లుగా కాంగ్రెస్ పార్టీ..ఇటు రాష్ట్రంలో అటు పార్లమెంట్ లో కూడా అనే సందర్భాల్లో రాష్ట్రానికి చట్టం ద్వారా రావాల్సిన హక్కులు, రాయితీలపై గట్టిగా కొట్లాడుతున్నప్పటికీ.. ప్రతిసారి ఏదో ఒక మాయమాటలు చెప్పి దాటవేసింది వాస్తవమా? కాదా? అన్ని ప్రశ్నల వర్షం కురిపించారు. సమస్త తెలంగాణ ప్రజల పక్షాన, తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ పక్షాన కూడా, రేపు హైదరాబాద్ కు వస్తున్న ప్రధాని మోదీనకి నేను కొన్ని సూటి ప్రశ్నలు అడుగుతున్నా. అలాగే వారికి రాసిన బహిరంగ లేఖను కూడా విడుదల చేస్తున్నాని తెలిపారు. ఇందులో పొందుపర్చిన అంశాలన్నీ నాడు పార్లమెంట్ ద్వారా పాస్ చేసిన బిల్లు ద్వారా కల్పించబడిన హక్కులను మాత్రమే ఇందులో పొందుపరిచానని అన్నారు.

**మోడీజీ ... ఈప్రశ్నలకు జవాబు చెప్పండి...**

1. 2014లో మీరు ప్రధానమంత్రి చేపట్టినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఇప్పటివరకు కేటాయించిన పథకాలు, ప్రాజెక్టుల వివరాలు చెప్పగలరా?
2. రాష్ట్ర విభజన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణకు ఇచ్చిన విభజన చట్టంలోని హామీలను మీ 9 సంవత్సరాల పాలనలో ఇప్పటివరకు ఎన్ని నెరవేర్చారు? ఎన్ని నెరవేర్చలేదు? దీనిపైన కేంద్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము, ధైర్యం ప్రభుత్వానికి ఉందా?
3. మీ స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో 20 వేల కోట్లతో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ పనులను ప్రారంభించిన కేంద్రప్రభుత్వం తెలంగాణ ప్రజల చిరకాల కోరిక అయిన కాజీపేటలో రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ఎందుకు ఏర్పాటు చేయడం లేదు? తెలంగాణ ప్రజలపట్ల ఎందుకు వివక్ష చూపుతున్నారు?
4. బయ్యారంలో ఉక్కుకర్మాగారం పనులను ఎప్పుడు ప్రారంభిస్తారు? దీనిపైన స్పష్టతను ఇస్తారా?
5. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన 450 కోట్ల రూపాయల నిధులను ఎప్పుడు మంజూరు చేస్తారు? ఈ నిధులు 2019 నుండి నిలిపివేయడానికి కారణాలు ఏమిటి?
6. మీరు అధికారం చేపట్టిన ఈ 9 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క సాగునీటి ప్రాజెక్టుకు అయినా జాతీయో హోదా ఇచ్చారా? తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అయిన పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వడం లేదు? తెలంగాణ పట్ల ఎందుకు వివక్షత చూపుతున్నారు.
7. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటిఎంగా మారిందని విమర్శలు చేసే మీరు, మీ కేంద్రమంత్రులు, మీ పార్టీవారు దీనిపైన సిబిఐ లేదా ఇతర సంస్థలతో ఎందుకు విచారణ జరిపించడం లేదు? మీకు కేసీఆర్‌కు, బిజెపికి, బీఆర్‌ఎస్‌కు ఉన్న లోపాయికారి ఒప్పందం ఏమిటి?
8. కేంద్రమంత్రిగా కేసీఆర్ పనిచేసినప్పుడు పాల్పడిన సహారా, ఇ.ఎస్.ఐ స్కామ్‌లపై ఎందుకు విచారణ జరిపించడం లేదు? ఈ స్కామ్‌లపై ఎందుకు మౌనం పాటిస్తున్నారు?
9. 2014 లో మీరు ప్రధానమంత్రి అయినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త విద్యాసంస్థలను తెలంగాణలో ఎందుకు నెలకొల్పలేదు? ముఖ్యంగా ఐ.ఐ.ఎం, ఐ.ఎస్.ఆర్, ఎన్.ఐ.డి, ట్రిపుల్ ఐటి, నవోదయ విద్యాలయాలు కేటాయింపుల్లో తెలంగాణ పట్ల ఎందుకు వివక్షత చూపుతున్నారు?
10. తెలంగాణ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఎందుకు ఇవ్వడం లేదు? బిజెపి పాలిత రాష్ట్రాలకు ఎందుకు ఇస్తున్నారు? దీనిపైన మీ సమాధానం ఏమిటి?
11. తెలంగాణ రాష్ట్రానికి న్యాయపరంగా రావాల్సిన నీటివాటా కేటాయింపుల విషయంలో ఎందుకు కేంద్రప్రభుత్వం తాత్సర్యం చేస్తోంది? సాగునీటి వాటాల కేటాయింపులపై ట్రిబ్యునల్లకు ఎందుకు రిఫర్ చేయడం లేదు?
12. తెలంగాణ రాష్ట్రానికి చట్టబద్దంగా రావాల్సిన నిధులను కూడా ఏవో సాకులు చెప్పి ఎందుకు నిలిపివేస్తున్నారు?
13. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు సంభవించినప్పుడు బిజెపి పాలిత రాష్ట్రాలకు ఈ 9 సంవత్సరాల కాలంలో ఎంత సహాయం అందించారు? తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించారు?
14. తెలంగాణ రాష్ట్రానికి ఈ 9 ఏళ్ల కాలంలో జాతీయ స్థాయి ఉన్న ఒక్కవిద్యాసంస్థ కానీ, మెడికల్ కళాశాలలు కానీ మీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేశారా
15. తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయంను ఎప్పుడు ప్రారంభిస్తారు?
16. తెలంగాణలో అనేక డిఫెన్స్ సంస్థలున్నాయి? ఈ రాష్ట్రంలో ఢిఫిటన్స్ క్యారిడార్ కేంద్రప్రభుత్వం ఎందుకు మంజూరు చేయడం లేదు?
17. నిజామాబాద్ పసుపు బోర్డు ఎప్పటి లోగా ఏర్పాటు చేస్తారు?
18. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి సంబంధమున్న మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎందుకు పురోగతి లేదు? మీకు, కేసీఆర్‌కు మ్యాచ్‌ఫిక్సింగ్ అయ్యిందా?

# వైఎస్ఆర్టీపీ ఖమ్మంలో కాగడాల ప్రదర్శన




**- ధర్నా చౌక్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

నిరుద్యోగులు, విద్యార్థుల పట్ల బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్యం చూపుతున్న కక్షపూరిత వైఖరి పట్ల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిరసన కార్యక్రమాలు శుక్రవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు . వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ ఆధ్యర్యంలో నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల గారు ఏర్పాటు చేసిన టీ - సేవ్(తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వేకెన్సీస్ %డ% ఎంప్లాయిమెంట్) కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ కూడలి లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పెద్ద యెత్తున కాగడాల ప్రదర్శన లో నిరుద్యోగులు విద్యార్థులు పాల్గొని బిఆర్ఎస్ ప్రబుత్యాన్ని తక్షణం రద్దు చేయాలని కోరుతూ ప్రదర్శన గా ముందుకు కదిలారు ఈ సందర్బంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడుతూ బిశ్వాస్ కమిటీ ప్రకారం వెంటనే 1.91లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రిలీజ్ చేయాలని, టీఎస్ పిఎస్ బోర్డును ప్రక్షాళన చేయాలి. పేపర్లు బయటకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి టీఎస్ పిఎస్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి టీఎస్ పిఎస్ ప్రశ్నాపత్రాల కుంభకోణంలో దోషులను కఠినంగా శిక్షించాలి. పరీక్షలు తిరిగి నిర్వహించాలి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు రూ.3016 నిరుద్యోగ భృతి చెల్లించాలి, ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలి, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా అర్హులకు లోన్లు అందజేయాల, విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి, పేద విద్యార్థులపై భారం పడకుండా పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలి, విద్యార్థులకు పెండింగ్ స్కాలర్ షిప్ లు అందజేయాలి, యూనివర్సిటీలకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి, యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి, అన్ని రకాల విద్యాలయాల్లో యుద్ధప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పించాలి, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి బిఆర్ఎస్ ప్రభుత్యం 2014 ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తా అని మాయమాటలు చెప్పి కాలం వెళ్ళదేసాడు ఇకనుంచి తెలంగాణ ఆశాజ్యోతి గా షర్మిల అక్క ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్యం చూపుతున్న వివక్షా ను ఎండకడుతుంది అని మాట్లాడరు. ఈ కార్యక్రమంలో మర్రి శ్రీనివాస్, కొండాటి నరసింహ, రాజవర్ధనరెడ్డి, గంగరాజు, ఉదయకుమార్, ఎస్ కె పాషా, ప్రవీణ్ రెడ్డి, సుధాకర్, సురేష్, అరుణ, రత్నకుమారి, కోటి, వరుణ్, శివరావు, అల్లిక వెంకట్, నాగరాజు రెడ్డి, హరీష్, వినయ్, వంశీ, గోపి జెసి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

రైతులకు మేలు చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, రైతులకు అనేక పథకాలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి ప్రభుత్వం రైతుల వెన్నుపోటు ప్రభుత్వమని ఆరోపించారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఇంటింటికి కాంగ్రెస్ జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్తూ..ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ..అందరికీ భరోసా ఇస్తూ..గడప గడపకు వెళ్ళి రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు వివరించారు. వరంగల్ డిక్లరేషన్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తు,హాథ్ సే హాథ్ జోడో యాత్రను కోనసాగిస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసీన బిజేపి ప్రభూత్వాన్ని ఇంటికి పంపుదాం అని కోరారు. రాష్ట్ర సంపదను దోచుకుంటున్న బిఆర్ఎస్ ప్రభూత్వంపై చర్యలు తీసుకోవాలని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ రూ.5000, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, ఆడబిడ్డలకు రూ.500 కే గ్యాస్ సిలిండర్ మంజూరు చేస్తామని, ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం చేసి నిరూపించుకుంటామని అన్నారు. రాయల చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్రకు అడుగు అడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరైయ్యారు.



# డాక్టర్ బండ్ల వీరేశ్వర్ ఇకలేరు..

- ఖమ్మంలో ముగిసిన అంతిమ శోభయాత్ర..
- అధికారుల, ప్రజల మన్ననలు పొందిన డాక్టర్...
- ఆప్యాయతకు, సౌమ్యానికి, ప్రేమ వాత్సల్యాన్ని చిరునామా ఈ డాక్టర్...
- ఆయన మృతి వైద్య రంగానికి తీరని లోటు..
- డాక్టర్ బండ్ల వీరేశ్వర్ కు ఖమ్మం ప్రజల కన్నీటి వీడ్కోలు..




(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

సంకల్ప హాస్పిటల్, మాతృశ్రీ హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ వీరేశ్వర్ బ్రెయిన్ స్ట్రోక్ తో పరమపదించారు.. వైద్య రంగంలో మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రం మరియు సి- స్టార్ సంకల్ప హాస్పిటల్ ను స్థాపించి చైర్మన్గా కొనసాగుతూ అందరి హృదయాల్లో పెనవేసుకొని చిన్న పెద్దలతో కలగొలుపుగా ఉంటూ ప్రేమ ఆప్యాయతలకు కేరాఫ్ గా నిలిచిన డాక్టర్ బండ్ల వీరేశ్వర్ ఇకలేరు అనే చేదువార్తను నమ్మలేకపోతున్నాం....బ్రెయిన్ స్ట్రోక్ తో బ్రెయిన్ డెడ్ అయి అనంత లోకాలకు డాక్టర్ వీరేశ్వర్ వెళ్లడం బాధాకరం....అందరితో నవ్వుతూ పలకరిస్తూ.. మానవీయత, దానవీయతకు నిలువుటద్దంగా ఆయన సౌమ్యత, ప్రేమవాత్సల్యానికి ఖరీదు కట్టలేరు.. వైద్య సేవలను నిరుపేదలకు రాయితీల అంశంలో కూడా వారిని గుర్తించి వారిని ఆదుకున్న సందర్భాలు అనేకమని చెప్పవచ్చు.. వైద్య సంస్థలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపచేసి నిరుపేద ప్రజలకు తమ సంస్థలు అండగా ఉన్నాయని చెప్పడమే ఆయన అంతిమ లక్ష్యం.. ఈనేపథ్యంలో కొన్ని జిల్లాల్లో వైద్య సంస్థలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్న విషయం విదితమే... ఆయన మరణం వైద్య రంగానికి తీరని లోటు అని వైద్యులు, ప్రజలు పేర్కొంటున్నారు..

### ఆశ్రు నయనాల మధ్య ముగిసిన అంతిమశోభ యాత్ర..

డాక్టర్ వీరేశ్వర్ పార్థీవ దేహాన్ని చూసేందుకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని వరంగల్ క్రాస్ రోడ్ నుంచి ఖమ్మం నగరంలో సంకల్ప హాస్పటల్ వరకు జరిగిన అంతిమశోభయాత్రలో ఆయా ప్రైవేట్ ఆసుపత్రులలో పనిచేసే ఆయాల వద్ద నుంచి ప్రముఖ వైద్యులు పాల్గొని కన్నీటి పర్య%శీ%తమయ్యారు.. డాక్టర్ వీరేశ్వర్ భౌతికకాయాన్ని డాక్టర్ గంగరాజు, డాక్టర్ కావ్యచంద్ యాలముడి, డాక్టర్ సైదులు, డాక్టర్ రాజేశ్, డాక్టర్ రవికుమార్, ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ భాగం కిషన్ రావు, సురేష్లు సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.

# భద్రాద్రి జిల్లాకు జాతీయ స్థాయి పురస్కారం..

మొదటి పేజీ తరువాయి..

వ్యర్థాలు, వ్యాధులు నుండి స్వచ్ఛత కొరకు చేసిన నిరంతర కృషి ఫలితంగా నేడు మన జిల్లాకు జాతీయ స్థాయిలో హెల్ది పంచాయతి విభాగంలో మొదటి స్థానం వచ్చినట్లు చెప్పారు. ఇదే కృషితో మన జిల్లాను అభివృద్ధి లో రోల్ మోడల్ గా తయారు చేయాలని చెప్పారు. ఈ అవార్డు సాధించడం మనందరి పనితనానికి లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు. అవార్డు సాధనకు కృషి చేసిన సర్పంచ్ పోడియం సుజాతను, కార్యదర్శి జక్కంపూడి షర్మిళను, డిపిఓ రమాకాంత్ ను, డిఆర్డీఓ మధుసూదన్ రాజును, జడ్పి సీఈఓ విద్యాలతను, ఎంపీడీఓ రమేషను, ఎంపిఓ సత్యనారాయణను కలెక్టర్ అనుదీప్ ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీకాళహస్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తిరుమల శ్రీవారి దర్శనార్థం వీరు కారులో వస్తుండగా పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై శ్రీకాళహస్తి సమీపంలో చెర్లోపల్లె వద్ద వీరి వాహనాన్ని ఓ లారీ వేగంగా వచ్చి ఈ ఢీ కొంది. ఈ ఘటనలో కారు నడుపుతున్న బొజ్జా కోటేశ్వరరావు అక్కడకక్కడే మృతి చెందాడు. మిగిలిన వారు తీవ్రంగా గాయ పడటంతో చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఈ ఘటనపై శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృత్యుభీతి లేని బిడ్డడు హర్షవర్ధన్



**హర్షవర్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి**

(ఖమ్మం-విజయం న్యూస్):

మృత్యుభీతి లేకుండా... తల్లిదండ్రులు కలత చెందకుండా... కట్టుకున్న భార్య అన్యాయం కాకుండా... అందరికీ ఆత్మీయతపంచి అనంతలోకాలకు వెళ్లిన హర్షవర్ధన్ చిరస్మరణీయుడని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శ్రీనివాసనగర్ లోని హర్షవర్ధన్ స్వగృహానికి వెళ్లి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించారు. చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. తల్లిదండ్రులను ఓదార్చారు. ఖమ్మం నియోజకవర్గంలో శు క్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. శ్రీనివాసనగర్లో చనిపోయిన ఓ వృద్ధురాలి మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. అంత్యక్రియలకు ఆర్థికసాయం అందించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడి, అనారోగ్యంతో బాధపడుతూ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధితులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, విజయబాయి, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ దొడ్డా నగేష్ తదితరులు ఉన్నారు.



### రఘునాథపాలెం మండలంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి రఘునాథపాలెం మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పుటాని తండా, సూర్యా తండా గ్రామాల్లో 5 బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను అందజేశారు. అదేవిధంగా రాంక్యా తండాలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, ధరావత్ రాంమూర్తి నాయక్, షేక్ ఆరీఫ్, గుర్రం సత్యనారాయణ, మాలోత్ రాము, అరవికట్ల సుధీర్, మూడ్ చిన్నా తదితరులు ఉన్నారు.

### దేవాలయాలకు పొంగులేటి విరాళాలు

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇల్లందు నియోజకవర్గంలోని పలు దేవాలయాలకు విరాళాలను అందజేశారు. ఈ మొత్తాన్ని పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో శు క్రవారం ఇల్లందు జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య సమక్షంలో ఆలయకమిటీ బాధ్యులకు అందించారు. మూరుట్ల, కుంటల్ల, పుల్యా తండా లోని ముత్యాలమ్మ దేవాలయాలకు, చుక్కలబోడు, 9వ మైలు అమర్ సింగు తండాలోని ఆంజనేయస్వామి దేవాలయాలకు, బేతంపూడి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కిష్టారంలోని బొడ్రాయి, టేకులపల్లి బ్రహ్మంగారి దేవాలయాలకు రూ.25వేలు చొప్పున అందించారు. కోయగూడెం అయ్యప్ప స్వామి దేవాలయానికి రూ.50 వేలు, గార్ల అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రూ. 25వేలు చొప్పున విరాళంగా ఇచ్చారు.పార్లమెంట్ లో తగినంత బలం లేకపోయినాబిల్లును పాస్ చేసి తెలంగాణ ఇవ్వడం జరిగింది.



# సాగర్ రెండో జోన్‌కు ఏప్రిల్ 30 వరకు నీరివ్వండి

## రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు




ఖమ్మంప్రతినిధి,ఏప్రిల్ 7(విజయం న్యూస్):

నాగార్జునసాగర్ రెండో జోన్ పరిధిలోని ఆయకట్టుకు ఈనెల 30 వరకు సాగు నీరందించాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. రెండో జోన్ పరిధిలో మొక్కజొన్న, వరి ఇతర పంటలకు సాగునీటి అవసరం ఉందని, పంటలు ఆలస్యంగా వేయడం వలన సాగునీటి అవసరం ఏర్పడిందని ఆయన తెలిపారు. వానాకాలం పంటల్లో సరైన దిగుబడి రాక రైతులు నష్టపోయారని ఇప్పుడు వేసంగిలో సాగు చేసిన పంటలకు పూర్తిస్థాయిలో నీరందిస్తే. రైతులకు ఉపయోగ ముంటుందని ఆయన తెలిపారు. వాస్తవ పరిస్థితులను గమనించి ఈ నెలాఖరు వరకు సాగునీటి విడుదలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం చేస్తే రైతులు దళారులను నమ్మి నష్టపోయే ప్రమాదముందని కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల కోసం ఆందోళనలు చేస్తే కేసులు పెడుతున్నారని ఇటు వంటి వైకరిని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కోదాడలో రైతులపై నమోదు చేసిన కేసులను తక్షణ ఉపసంహరించుకోవాలని హేమంతరావు డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అధికారం యంత్రాంగం రైతులకు అండగా నిలవాలని హేమంతరావు కోరారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



## ఇఫ్తార్ విందును ప్రారంభించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు

**సత్తుపల్లి ఏప్రిల్ 7 (విజయం న్యూస్) :**

పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో గల మస్జీద్ ఐషా నందు విజయ సాయి ద్యాన మందిర్ ట్రస్ట్ భాద్యులు వీరిశెట్టి సురేష్,పి.వి. కృష్ణారావు,రామిశెట్టి కృష్ణల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును జిల్లా గ్రందలాయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు,పట్టణ పార్టీ అద్యక్షుడు రఫిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తూరు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అతి పవిత్రంగా ఉపవాసాలు ఆచరించిన ముస్లిం సోదరులకు ఈఫ్తార్ విందును హిందు సోదరులు ఏర్పాటు చేయటం ఆనందంగా ఉందని,మతసారస్యానికి ప్రతీక మన తెలంగాణని కొనియాడారు.ముస్లీం సోదరులకు ముందస్థుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదర్ అబ్దుల్లా, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కార్యదర్శి హమీద్, కోశాదికారి యాకూభ్ పాషా ,ముస్లీం సోదరులు పాల్గొన్నారు.



## ప్రజల జీవన విధానాలు, స్థితిగతులపై ఇంజనీరింగ్ విద్యార్థి దేశవ్యాప్త పాదయాత్ర

**ఏన్కూరు, ఏప్రిల్ 7 (విజయం న్యూస్)**

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ప్రజల జీవన విధానాలు, స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ఓ ఇంజనీరింగ్ విద్యార్థి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ఏన్కూర్ కు చేరుకుంది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ధరంపూర్ గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి రోవింగ్ సనోజ్ ఈ పాదయాత్ర చేస్తున్నాడు. ఆయా రాష్ట్రాల్లో ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు, జీవనస్థితిగతులు, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అధ్యయనం చేస్తున్నాడు. 2022 అక్టోబర్ 21న చేపట్టిన పాదయాత్ర ఇప్పటివరకు 12 రాష్ట్రాల్లో జరగగా 4230 కిలోమీటర్ల పాదయాత్ర చేశాడు. సిక్కిం, నాగాలాండ్, పశ్చిమ బెంగాల్, మణిపూర్, అస్సాం, బీహార్, ఒరిస్సా, ఛత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పాదయాత్ర పూర్తి చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర కొనసాగిస్తున్నాడు. అధ్యయనం చేసిన తర్వాత పుస్తక రూపంలో తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని సనోజ్ తెలిపాడు.

## దర్శనానికి వెళ్లి రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఆరుగురికి తీవ్ర గాయాలు

**మణుగూరు, ఏప్రిల్ 7 (విజయం న్యూస్)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కేంద్రమైన చవిటి గూడెం కాలనీకి చెందిన కొప్పుల శ్రీనివాస్ (మిల్లు శీను)కుటుంబంతో తిరుపతి తిరుమలేశుని దర్శనానికి గురువారం రాత్రి 8:30 ప్రాంతంలో అశ్వాపురం నుంచి కారులో బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున శ్రీకాళహస్తి వద్ద లారీ 'ఢీ కొనడంతో బొజ్జ కోటేశ్వరరావ (48) అక్కడికక్కడే మృతి చెందగా. కొప్పుల శ్రీనివాస్ అతని భార్యకు తీవ్ర గాయాలు కావడంతో హుటా హుటిన తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య కృష్ణవేణి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో అశ్వాపురం మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పాలేరులో "సిపిఎం పార్టీ" పోటీ ఖాయం

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 7 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శుక్రవారం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే అది వామపక్షాలతోనే సాధ్యపడుతుందని అది బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తించాలని అనవసరంగా కమ్యూనిస్టు పార్టీలపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పాలేరు నుండి పోటీ చేయడం ఖాయమని పాలేరు నియోజకవర్గం లో సిపిఎం పార్టీ గెలుపును ఎవరు ఆపలేరు అని ఆయన అన్నారు. ప్రస్తుతం అధికారంలోని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పి కొంతమంది లోకల్ ప్రతినిధుల పోకడాలతో ఆ సంక్షేమ పథకాలు అందట్లేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు అంగిరేకుల నరసయ్య, వేగినాటి వెంకట్రావు, మండల నాయకులు బింగ్ రమేష్, వశపొంగు వీరన్న, దాసరి మహేందర్, తుళ్లూరు నాగేశ్వరరావు, పప్పుల ప్రసాద్, నాగటి సురేష్, దొండేటి నిర్మల్ రావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో వైఎస్ఆర్టీపీ కాగడాల ప్రదర్శన

**(కూసుమంచి-విజయం న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం కూసుమంచి మండలంలో కాగడాల ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో భాగంగా నంద్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనాలోచిత నిర్ణయాల వల్ల పేపర్ లీకేజ్ జరగటం వల్ల 20 లక్షల మంది నిరుద్యోగులు వారి జీవితాలతో చెలగాట మాడారని, కానీ దానిమీద సిట్ వేసినారు కానీ అసలు దోషులను శిక్షించడం లేదు సామాన్యులను బలి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో చనాసార్లు సిట్ వేసినప్పటికి ఫలితం లేకుండా పోయిందని, అన్ని బుట్ట తాకలైయ్యాయని, అదే విధంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థికి రూ.20వేలు ఇచ్చి మెటీరియల్ సప్లై చేసి మళ్లీ ఎంట్రీ ఫీజు లేకుండా పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి కూడా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ వైఎస్ఆర్టిపి అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, నాలుగు మండల అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, వై వి డి రెడ్డి, గ్రూప్లో నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు సైదుబాబు, వేలాద్రి, బత్తుల కృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి తెలంగాణా గుండెకాయ

(మొదటిపేజీ తరువాయి..)

ప్రధాని మోదీ సింగరేణిని ప్రైవేటీకరించమని మాట ఇచ్చి ,ఇప్పుడు తప్పారని అన్నారు. ప్రధాని ఇచ్చిన మాటకే దిక్కులేకపోతే ఎలా అని నామ ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు గనుల వేలం గురించి తాను పలుమార్లు పార్లమెంట్ లో పోరాటం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఈ విషయమై కేంద్రంపై ఎన్నోమార్లు వత్తిడి తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణి బ్లాకులను ప్రైవేటీకరించడం లేదని పార్లమెంట్ సాక్షిగా గతంలో లికితపూర్వకంగా తెలిపిన కేంద్రం మళ్ళీ మాట తప్పి, వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణా కొంగుబంగారమైన సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని అన్నారు. ఈ విషయంలో ఎంతదాకైనా వెళతామని తెలిపారు. కేంద్రం కుట్రలను ఎండగడుతూ ఉద్యమిస్తా మన్నారు. లాభాల్లో నడుస్తున్న సింగరేణి ని కావాలనే నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్ర పన్నిందని నామ ధ్వజ మెత్తారు. వేలానికి పెట్టిన బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని ఎప్పటి నుంచో అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్న కేంద్రానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.సింగరేణి అంటే తెలంగాణా గుండెకాయని, దాని జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు .రాష్ట్ర థర్మల్ పవర్ లో సింగరేణిది కీలక పాత్ర ఉందన్నారు. 24 గంటలూ నాణ్యతతో ఇస్తున్న విద్యుత్ సరఫరాను అడ్డుకునే కుట్రలో భాగంగానే సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర పన్నారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా శనివారం జరిగే మహాధర్నా లను విజయవంతం చేయాలని నామ నాగేశ్వరరావు ప్రజలకు, కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. బొగ్గు గనుల వేలం నిలుపుదల చేయాలని నామ కోరారు.



## చలో సికింద్రాబాద్

### జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ రాష్ట్రానికి రూ.11 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టుతున్న సందర్భంగా సికింద్రాబాద్ పర్యటనను విజయవంతం చేయాలని అధిక సంఖ్యలో పార్టీనాయకులు ఉదయం10 గంటల వరకు పెరేడ్ గ్రౌండ్ చేరుకోవాలి అని జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్టనికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదు అని తప్పుడు ప్రచారం జరుగుతోందని దానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ బహిరంగ సభలో అన్ని విషయాలు వివరిస్తారు అని తెలిపారు. అలాగే రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పై అక్రమంగా కేసులు పెట్టడం చాలా దుర్మార్గపు చర్య అని రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు జరగడం లేదని కల్వకుంట్ల రాజ్యాంగం అమలుతుంది అని అన్నారు. న్యాయ పోరాటం ద్వారా విజయం సాధించి బండి సంజయ్ కుమార్ ను విడుదల చేసారు అని దానికోసం పోరాడిన లీగల్ టీమ్ కు భారతీయ జనతా పార్టీ నాయకుల కు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ధర్నా

## సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం



**సత్తుపల్లి ఏప్రిల్ 7 (విజయం న్యూస్) :**
సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు అనగా 8వ తారీఖు నాడును సింగరేణి ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ మహా ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రేపు కొత్తగూడెంలో జరగనున్న ధర్నా ను విజయవంతంగా చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం, సత్తుపల్లి సింగరేణి యూనియన్ నాయకులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయం నందు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రంలో బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పాన్ని దెబ్బతీసేందుకే కేంద్రం కుట్ర చేస్తూ తెలంగాణలోని సత్తుపల్లి బ్లాక్ -3, శ్రావణపల్లి, పెనగడప గనుల వేలం కోసం నోటిఫికేషన్ ఇచ్చిందని, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా సింగరేణికి నేరుగా బొగ్గు గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నేడు కొత్తగూడెంలో మహాధర్నాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యూనియన్ నాయకులు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు మహేశ్వరరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, టిఆర్ఎస్ నాయకులు, దొడ్డ ద్ద శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, గోగులమూడి బాలాజీ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు విజయభాయి చేయూత

**ఏన్కూర్ ఏప్రిల్ 7 (విజయంన్యూస్)**
మండల పరిధిలోని టీఎల్ పేట గ్రామంలో శుక్రవారం పలు పేద కుటుంబాలకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గం వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ విజయభాయి చేయూతనిచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, గిద్ద గిరి సత్యనారాయణ,స్వర్ణ ప్రహ్లాద రావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, సర్పంచ్ బానోత్ వీరభద్రం, మాజీ సర్పంచ్ వెంకయ్య, నల్లమల శివకుమార్ ఆది భాస్కరరావు, శోభన్ నాయక్, కుసిని రోశయ్య, ఆదినారాయణ, చల్ల వెంకటేశ్వర్లు, సాదం నాగేశ్వరావు , కృష్ణయ్య, వెంకటేశ్వర్లు,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగశీలి ఏసుప్రభువు..



## పాస్టర్ లూకా

**ములుగు/నూగురు వెంకటాపురం/ఏప్రిల్ 7(విజయం న్యూస్):**
రెవ లూకా పాస్టర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను బోధపురం, గుట్టబోరు జిఎస్ఎస్ ప్రార్థన మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూకా మాట్లాడుతూ.. సమస్త మానవాళి రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన త్యాగశీలి ఏసుప్రభువు అన్నారు. ఏసు మరణించిన రోజును గుడ్ ఫ్రైడే గా ప్రకటించారని తెలిపారు. శాంతి యుతంగా ఉంటూ, ద్వేషించే వారినైనా ఆప్యాయతతో పిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిషిత వర్ధిని, హర్షవర్ధని, జెస్సికా, ఇస్సాకు, మహేష్, దయావతి, రూతమ్మ, విక్టోరియా, హృదయమ్మ లక్ష్మి,ఎలిజిబెత్ ,కౌసల్య ,సంతోశమ్మ,పిల్లలు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



**సత్తుపల్లి ఏప్రిల్ 7 (విజయం న్యూస్ ):**
సత్తుపల్లి పట్టణం పరిది లో గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చ్ జ్యోతి నిలయం ఆధ్వర్యంలో యేసు సీలువ మార్గం కార్యక్రమం లో సేవకులతో కలిసి పాల్గొన్న ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఆ దేవుడు చూపిన శాంతి మార్గం లో ప్రజలందరూ నడవాలని కోరుకున్న డాక్టర్ మట్టా దంపతులు, ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ పాస్టర్స్ తో పాటు క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

**ములుగు/నూగురు వెంకటాపురం/ఏప్రిల్ 7 (విజయం న్యూస్):**
గుడ్ ఫ్రైడే వేడుకను పాస్టర్ ముర్రం రాజేష్ మొర్రవానిగూడెంలోని ప్రార్థన మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడారు. సమస్త మానవాళి రక్షకుడు ఏసుక్రీస్తు అన్నారు. యేసు మరణించిన రోజును గుడ్ ఫ్రైడే గా పిలుస్తారన్నారు. శత్రువునైన ప్రేమించాలని హితవు పలికారు. పాస్టర్ ముర్రం ఇసాక్,డేవిడ్, విక్టోరియా, సంగ పెద్దలు కొడిప ఏలీయా, అగస్టిన్, జ్యోతి,మర్తమ్మ, రుతూ, నాయోమి, కలెబు, దీప విశ్వాసులు, సభీన, తదితరులు పాల్గొన్నారు.





# ఏన్కూర్‌లో గుడ్ ఫ్రైడే

**ఏన్కూర్. ఏప్రిల్ 7 (విజయం న్యూస్)**
మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే ను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఏన్కూర్, టిఎల్ పేట, తిమ్మారావుపేట, రేపల్లెవాడ తదితర గ్రామాల్లో చర్చిలో ప్రార్థనలు జరిపారు. ఏసుక్రీస్తు శిలువ వేషాధారాలతో క్రైస్తవులు ర్యాలీ చేశారు. ఏసుక్రీస్తు చనిపోయిన రోజున గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని పలువురు అన్నారు. ఏసుక్రీస్తు సందేశాన్ని తెలియజేశారు.

# బేతుపల్లి అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో అమ్మవారిని దర్శించుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి ఏప్రిల్ 7 (విజయం న్యూస్) :**
సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన అంకమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అంకమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఎంతోమంది భక్తులు భక్తిశ్రద్ధలతో మహోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, మొక్కులను చెల్లించుకుంటు గొప్ప పండగ వాతావరణంలో తిరుణాళ్ళ వైభవోపేతంగా జరుగుతుందని ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు అందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పిటిసి సభ్యులకు కూసం పూడి రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, స్థానిక సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు,దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





# శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న మట్టా దంపతులు

**సత్తుపల్లి ఏప్రిల్ 7 (విజయం న్యూస్) :**
సత్తుపల్లి మండలం పరిధిలోని బేతుపల్లి గ్రామం బేతుపల్లి శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ, ఆ అమ్మ వారి చల్లని చూపు ప్రజలందరి వైపు ఉండాలి అని కోరుకున్న మట్టా దంపతుల అనంతరం ఆలయ కమిటీ వారు మట్టా దంపతులను ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమం లో నాయకులు దొడ్డా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ వారు గ్రామస్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# 'పాలేరు'కు తమ్మినేని

(కూసుమంచి-విజయం న్యూస్)

**తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు 'పాలేరు నియోజకవర్గం' చుట్టు తిరుగుతున్నట్లు కనిపిస్తోంది.. ప్రస్తుతం హాట్ టాఫిక్ కు కేరాఫ్ అడ్రస్ గా మారిని ఈ నియోజకవర్గ రాజకీయాలు రోజుకో మలుపుతిరుగుతున్నాయి.. జనరల్ స్థానమైన ఈ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్నప్పటికి అన్ని పార్టీలు పోరు రేసులో పోట్లాడుతున్నాయి.. మేమంటే మేమే పోటీ చేస్తామంటూ పోరుకు సై అంటున్నారు.. సవాల్, ప్రతిసవాల్ చేసుకుంటున్నారు.. ఇక దోస్తుల పంచాయతీ రోజురోజుకు ముదురుతూనే ఉంది.. ఒక వైపు బీఆర్ఎస్ పార్టీ అధినేతతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్న కమ్యూనిస్టులు.. పాలేరు నియోజకవర్గంకు వచ్చే సరికి నీదోదారి..నాదోదారి అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లే కనిపిస్తున్నారు.. కమ్యూనిస్టులకు సూకలు చెల్లాయని అధికార పార్టీ ఎమ్మెల్యే బహిరంగంగా సంచలన వ్యాఖ్యలు చేయగా, కమ్యూనిస్టులు లేకపోతే ఆయనకేవ్వుదో సూకలు చెల్లేయి అంటూ కామ్రెడ్స్ కౌంటర్ సందిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. అయితే ఈ పోరు రేసులో కమ్యూనిస్టులు నిలబడి కొట్లాడే పరిస్థితి కనిపిస్తోంది.. పూర్తి వివరాల్లోకి వెళ్తే**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యంత ప్రాధాన్యత కల్గిన నియోజకవర్గం 'పాలేరు'. ఉమ్మడి జిల్లాలో మూడు జనరల్ స్థానాలు ఉండగా, అందులో పాలేరు నియోజకవర్గం చాలా క్రిటికల్ నియోజకవర్గం. ఇప్పటి వరకు మొత్తం 14 సార్లు ఎన్నికలు జరిగితే అందులో 11 సార్లు కాంగ్రెస్ గెలిచింది. రెండు సార్లు సీపీఎం, ఒక్కసారి జనతా పార్టీ గెలిచింది. రెండు సార్లు ఉప ఎన్నికలు రాగా ఒక సారి కాంగ్రెస్, మరో సారి టీఆర్ఎస్ గెలిచింది. అలా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ పాలేరు నియోజవర్గంలో బీఆర్ఎస్, సీపీఎం పార్టీలు పోటీ పడుతున్నాయి. కొత్తగా వచ్చిన వైఎస్ఆర్ టీపీ అధినేత్రి వైఎస్.షర్మిళ, బహుజన సమాజ్ వాధి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేసే యోచనలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటికే ముగ్గురు ఆశావాహులుగా ఉండగా, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జలగం వెంకట్రావ్, జలగం ప్రసాద్ రావు, రఘురామ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. ఇక కారు పార్టీలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రేసులో ఉన్నారు. వారి ఇద్దరి మధ్య సువ్వానేనా..? అన్నట్లు సాగుతోంది. వర్గపోరు భగ్గుమంటోంది. ఈ ఇద్దరి వర్గపోరు పార్టీ శ్రేణులకు తలనొప్పిగా మారినప్పటికి, మరో తలనొప్పి బీఆర్ఎస్ పార్టీని కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మరి ముఖ్యంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి సీపీఎం పార్టీ పంటికింద రాయిల తయారైంది.

## పాలేరు నుంచి పోటీకి సై అంటున్న తమ్మినేని

రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి కచ్చితంగా పోటీ చేస్తామని సీపీఎం పార్టీ తెల్పి చెబుతోంది.. ఇప్పటికే అనేక సార్లు అనాధికారికంగా ప్రకటన చేసిన కమ్యూనిస్టులు, ప్రస్తుతం డైరెక్ట్గా బహిరంగంగా మీడియాకు చెబుతున్నారు. పాలేరు నియోజకవర్గం నుంచి సీపీఎం పార్టీ పోటీ చేస్తుందని, పొత్తులు కొనసాగిన, లేకపోయినప్పటికి కచ్చితంగా పాలేరు నుంచి పోటీ చేస్తామని సీపీఎం నాయకులు స్పష్టం చేస్తున్నారు. అంతే కాదు స్వయాన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కూడా మీడియా ఇంటర్వ్యూలో పోటీ చేసే విషయంపై క్లారిటీ ఇచ్చారు. పార్టీ అదేశిస్తే కచ్చితంగా పోటీ చేస్తానని చెబుతున్నారు. నేను పోటీ చేసిన చేయకపోయిన సీపీఎం పార్టీ మాత్రం కచ్చితంగా పోటీ చేస్తుందని కరాఖండిగా తెల్చి చెబుతున్నారు. ఇప్పటికే తమ్మినేని వీరభద్రం నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. పలు గ్రామాల్లో మీటింగ్ లను ఏర్పాటు చేశారు. చైతన్య యాత్ర పేరుతో నాలుగు మండలాల్లో బహిరంగ సభలను పెట్టి కార్యకర్తలకు నేనోస్తున్న అంటూ భరోసా కల్పించారు. అలాగే గ్రామాల్లో పర్యటిస్తూ కార్యకర్తలను, ప్రజలను పరామర్శిస్తున్నారు. ప్రజల అభిప్రాయలను కూడా తెలుసుకుంటున్నారు. అలాగే సీపీఎం నేతలు, కార్యకర్తలు కూడా ఆయా మండలాల్లో, గ్రామాల్లో సీపీఎం కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## పోటీ ఎలా సాధ్యం..?

రాబోయే ఎన్నికల్లో సీపీఎం, సీపీఐ పార్టీ అధికార బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటుంది. ఇప్పటికే స్పష్టంగా ప్రకటించారు. సీట్ల పంపకాలు విషయంలో చర్చలు జరగలేదు కానీ మౌకికంగా వారి పొత్తులు ఖారారైనట్లు సీపీఎం, సీపీఐ పార్టీ కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో వారి పొత్తులకు బ్రేకులు పడే అవకాశం కనిపిస్తోంది..అసలు కమ్యూనిస్టులు రాష్ట్రంలో బలంగా ఉంది ఖమ్మం జిల్లాలోనే. ఆ పార్టీలు గతంలో గెలిచింది కూడా ఖమ్మం, నల్గొండ జిల్లా నుంచే ప్రాతినిథ్యం వహించారు కూడా. అందులో ముఖ్యంగా పాలేరు,ఖమ్మం, కొత్తగూడెం, వైరా, భద్రాచలం, మధిరలో సీపీఎం, సీపీఐ పార్టీలు బలంగా ఉన్నాయి. ముఖ్యంగా సీపీఎం పార్టీకి పాలేరు, ఖమ్మం, భద్రాచలంలో బలంగా ఉంటే, కొత్తగూడెం, వైరా నియోజకవర్గాల్లో సీపీఐ పార్టీలు బలంగా ఉంటాయి. అందులో భాగగానే పొత్తుల విషయంలో సీపీఎం పార్టీ పాలేరు, భద్రాచలం, మధిర నియోజకవర్గాలతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో మరికొన్ని సీట్లను కోరుతుంది. సీపీఐ పార్టీకి కొత్తగూడెం, వైరా నియోజకవర్గాలతో ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో సీట్లు అడుగుతున్నారు. అందులో ముందువరసలో సీపీఎంకు పాలేరు, సీపీఐకి కొత్తగూడెం నియోజకవర్గాలున్నాయి. ఇదే విషయాన్ని తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు కూడా స్పష్టం చేశారు. అయితే ఈ పాలేరు, కొత్తగూడెం, వైరాలో బీఆర్ఎస్ పార్టీకి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక వైపు సీఎం కేసీఆర్ సిట్టింగ్ లకు కచ్చితంగా సీట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. మరీ ఈ సందర్భంలో కమ్యూనిస్టులు అడుగుతున్న ఈ టిక్కెట్లను ఇచ్చే అవకాశం ఉందా..? లేదా..? అనే ప్రశ్నలు ప్రజల మనుషులను తట్టిలేపుతున్నాయి. వారు అడిగే సీట్లు కూడా అవ్వే కావడంతో బీఆర్ఎస్ తో పయనం కమ్యూనిస్టులకు కష్టంగానే ఉన్నట్లు భావించాల్సి ఉంది.

## సీపీఎం పోటీ చేస్తే సీపీఐ మద్దతు

ఒక వైపు బీఆర్ఎస్ పార్టీతో పొత్తు అంటూనే పాలేరు నియోజకవర్గంలో సీపీఎం, కొత్తగూడెం నియోజకవర్గంలో సీపీఐ పార్టీలు పోటీ చేసేందుకు కమ్యూనిస్టులు సిద్ధమైయ్యాయి.. బీఆర్ఎస్ తో పొత్తు ఉన్న లేకున్నా ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసేందుకు సిద్ధమైయ్యాయి. పాలేరు నుంచి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ లేదంటే రాధాక్రిష్ణ కోడల్ని రంగంలోకి దింపే ఆలోచనలో సీపీఎం పార్టీ అధిష్టానం ఉండగా, సీపీఐ పార్టీ మాత్రం కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు పోటీ చేసేందుకు సిద్ధమైయ్యారు. ఈ మేరకు నైతికంగా పార్టీ కార్యకర్తలకు, ముఖ్యనాయకులకు ఇప్పటికే సందేశాలిచ్చినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ తో పొత్తు ఉన్న లేకపోయిన ఈ రెండు సీట్లలో పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి పెద్ద డ్యామేజ్ తప్పదు. పొత్తుల్లో సీపీఎం, సీపీఐ పార్టీలకు రెండు జనరల్ నియోజకవర్గాలను కేటాయిస్తే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమైనట్లేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే సీట్ల పంపకాలు, పొత్తుల విషయంలో ఏం జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నారు. కందాళకు టిక్కెట్ వస్తుందా..? రాదా..? తుమ్మల నాగేశ్వరరావు పరిస్థితి ఏంటనే విషయంపై తర్జన భర్జన అవుతున్నారు. చూద్దాం రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో..?

# బండి సంజయ్ టెర్రరిస్టుకంటే ప్రమాదం




**ఖమ్మంప్రతినిధి, ఏప్రిల్ 7(విజయం న్యూస్):**

రాష్ట్రం పట్లవివక్షత చూపుతూ తెలంగాణ సిరుల తల్లిగా పేరొందిన సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు యత్నిస్తున్న ప్రధాని మోదీ పర్యటనను భారత కమ్యూనిస్టుపార్టీ నిరసిస్తున్నదని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. తెలంగాణలో బొగ్గగనులను ప్రైవేటీకరణ చేస్తున్న మోదీ బీహార్, జార?ండ్ తదితర రాష్ట్రాలలో బొగ్గ నిక్షేపాలను కోలిండియాకు అప్పగించారని సాంబశివరావు ఆరోపించారు. శుక్రవారం సి.పి.ఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ విభజన హామీలను ఏ ఒక్కటి అమలుచేయక పోగా ప్రధాని స్థాయిలో మోదీ అద్దాలు చెబుతున్నారని ఆయన తెలిపారు. కోయగూడెం ఓ.సి.ని అరవిందో కంపెనీకి అప్పగించారని. ఆయన తెలిపారు. గతంలో మోదీ వచ్చినప్పుడు సైతం రాష్ట్ర సమస్యలను పరిష్కారించాలని ర్యాలీ నిర్వహించామని ఆయన మోదీ వైకరి మారక పోవడంతో ఇప్పుడు ప్రధాని పర్యటనను నిరసిస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఒక ఐ.ఎ.ఎం. ఐ.ఐ.టి, మెడికల్ కాలేజ ఇవ్వని మోది ఈనెల 8న హైదరాబాదు పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాపితంగా కార్యక్రమాలను చేపడతామన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ టెర్రరిస్టు కంటే ప్రమాదమని లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడేందుకు ప్రయత్నించిన బండి సంజయ్ క్షమించరాని నేరం చేశాడని సాంబశివరావు తెలిపారు. టి.ఎస్.పి.ఎస్. ప్రశ్నా పత్రం లీకేజికి సంబంధించి రాజశేఖర్ రెడ్డి ఎవరు? ఆయనకీ బీజేపీ ఉన్న లింక్ ఏమిటో తేల్చాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. టి.ఎస్.పి.ఎస్.సి. ప్రశ్నాపత్రాల లీకేజికి సంబంధించి చైర్మెన్ జనార్ధన్రెడ్డిని విధుల నుంచి తొలగించాలని సి.పి.ఐడిమాండ్ చేసిందని మొత్తం లీకేజి వ్యవహారం పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. 30 లక్షలమంది జీవితాలకు సంబంధించిన వ్యవహారంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరించి దోషులను కఠినంగా శిక్షించి ఇటువంటి ఘటనలు పునావృత్తం కాకుండా చూడాలన్నారు...ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు జరిగిన తీరు పార్లమెంట్ చరిత్రలోనే మాయని మచ్చగా మిగులుతాయని, ఇవి పార్లమెంటుకు చీకటిరోజులని సాంబశివరావు తెలిపారు. అదాని 13 లక్షల కోట్ల కుంభకోణానికి సంబంధించి ప్రతిపక్షాలు నిలదీయడంతోపాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేస్తుంటే దానికి సమాదానం చెప్పకపోగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని బీజేపీ ఆందోళన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్థిక అరాచక వాదులు బీజేపీ చేరగాని పునీతులవుతున్నారని 14 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగవేసిన వారిపై ఇంతవరకు బీజేపీ ఎటువంటి చర్య తీసుకోలేదని సాంబశివరావు తెలిపారు. బీజేపీలో ఉంటే కేసులుండవని విపక్షాల్లో వుంటే ఇ.డి. సి.బి.ఐ లాంటి సంస్థలకు తప్పులు కనిపిస్తున్నాయని సాంబశివరావు తెలిపారు. దేశవ్యాపితంగా 3 వేలకు పైగా కేసులను ఇ.డి నమోదు చేసిందని అందులో 800 కేసులకు సంబంధించి షర్టిషీట్స్ వేశారని 1, 2 శాతానికి మించి శిక్షలు వేయించలేక పోయారని ఆయన తెలిపారు. బీజేపీలో ఉంటే అవినీతిపరులు కారాఅని, బీజేపీ ఉన్న అవినీతిపరులపై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.

## రాష్ట్రంలో పోరాడేది మేమే

రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సాంశివరావుతెలిపారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉద్యోగులు రైతులు యువత సమస్య పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నార్నారు. రాష్ట్రవ్యాపితంగా ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ జి..ఓ నెంబర్ 58 ద్వారా రెగ్యులైజ్ చేసి పట్టాలివ్వాలని, ఇంటికి రూ.5 లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు పోడు భూములకు పట్టాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి రంగాలపై దృష్టి సారించాలన్నారు. వామపక్ష సమిష్టి కార్యాచరణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. భవిష్యత్లో వామనగర ఐక్యతను మరింత పెంపొందించేందుకు క్షేత్రస్థాయివరకు సమావేశాలు నిర్వహిస్తామని సంయుక్త సమ ఈనెల 9న హైదరాబాదులో జరుగుతుందని సాంబశివరావు తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఐ. సమితిసభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పాటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు ఎం జితేందర్ రెడ్డి, ఎస్.కె.జానిమియా పాల్గొన్నారు.

# శిలువ మోసిన ఎమ్మెల్యే సండ్ర



## శత్రువునైనా ప్రేమించమనే క్రీస్తు సందేశం ఆదర్శనీయం: సండ్ర

**(సత్తుపల్లి-విజయం న్యూస్)**

క్రీస్తు కరుణామయుడని, ఆయన పాటించిన సహనం, ప్రేమ, దయ, శాంతి, త్యాగం వంటి విలువలు, శత్రువునైనా ప్రేమించమనే ఆదర్శం యావత్ మానవాళి అనుసరించదగ్గవని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. జీసస్ అందించిన శాంతి సందేశాన్ని ప్రజలు మరోసారి మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయన బోధనల్లో మానవీయత ఉందని కొనియాడారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా కల్లూరులో శిలువమార్గం ప్రదర్శనలో శిలువను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మోశారు. గుడ్ ఫ్రైడే పర్వదినానికి ముందుగా దాదాపు నెల రోజులుగా ఉపవాస దినాలను పాటిస్తూ, ప్రభువు చూపిన శాంతి మార్గంలో పయనిస్తూ ఎల్లవేళలా ప్రేమని కాంతిని కురిపించే ఆ కరుణామయుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, చావా శివరామకృష్ణ, అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్, కొప్పుల చంద్రశేఖర్, మెండె వెంకటేష్ యాదవ్, ఏనుగు వెంకట్ రెడ్డి, యాదల లింగయ్య, ఎం. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఇతరులకు చేసే సహాయం నాకే సహాయం చేసినట్టే అని ఆయన అన్నారన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల నుంచి వచ్చినటువంటి క్రైస్తవులు భక్తులకు క్రైస్తవ పెద్దలు,నాయకులకు . ఈ కార్యక్రమంలో భాగంగా వైరా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ శ్రీ పణితి లిసంజీవరావు జ్ఞాపకార్థం వారి సోదరులు ఫణితి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ మజ్జిగ ప్యాకెట్లు క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు మరియు పొదిల హరినాథ్ చెరుకూరి కిరణ్ గొల్లపూడి కృష్ణారావు పల్లపు కొండలు పనితీ శ్రీను



## శిలువ మోసిన మాళోత్ రాందాస్ నాయక్

ఖమ్మం జిల్లా వైరా కేంద్రంలోని. హించారు. ఈ బహిరంగ సిలువ మార్గమునకు టీపీసీసీ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మాళోత్ రాందాస్ నాయక్ పాల్గొని క్రైస్తవుల సోదరి సోదరులతో కలసి సిలువ ఎత్తుకొని కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి పాపాలను ఆయన

పనితీ వెంకటేశ్వర్లు మెరుగు వెంకటేష్ నడిపి వీరయ్య తోటకూర గోపి బ్రహ్మ రాసి హనుమంతరావు షేక్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు



## గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ మార్గము నిర్వహించిన క్రైస్తవులకు మజ్జిగ పంపిణీ

ఖమ్మం జిల్లా వైరా కేంద్రంలోని. శిలువ మార్గము క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ బహిరంగ సిలువ మార్గమునకు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వచ్చినటువంటి క్రైస్తవులకు, క్రైస్తవ పెద్దలకు పణితి సంజీవరావు జ్ఞాపకార్ధమున వారి సోదరులు, పణితి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావులు భక్తులకు మజ్జిగ ప్యాకెట్ లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో.

## మానవాళి పాపవిముక్తికి తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు యేసు: పొంగులేటి

మానవాళి పాప విముక్తికి తన ప్రాణాలను సిలువ పై అర్పించిన మహనీయుడు యేసు అని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన ఆయన రామన్నపేటలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో పాల్గొని సిలువని మోశారు. అదేవిధంగా కామంచికల్ గ్రామంలో బొమ్మగాని గోపాల్ రావు కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్నారు. చిన్నారులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. తొండల సత్యనారాయణ తల్లి ఇటీవల చనిపోగా



తనపై వేసుకుని సిలువ మరణం పొందారని అన్నారు. ఏసుప్రభు చూపినటువంటి శాంతి , దయ , కరుణ , సేవ మొదలగు గుణాలను ఆయన మానవాళికి అందించారని తెలిపారు. అంతేకాకుండా ఎవరైతే పేదలకు సహాయం చేస్తారో అక్కడ నేను ఉంటాను అని.

ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు..



# గోవు ప్రాముఖ్యతపై గో విజ్ఞాన పరీక్ష

### ఆన్ లైన్‌లో తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో నిర్వహణ

### గో సేవా విభాగం జిల్లా బాధ్యులు డాక్టర్ కడవెండి వేణుగోపాల్

**ఖమ్మం, ఏప్రిల్ 7(విజయం న్యూస్):**

ఔషధ గని గోవు యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకతపై ఏప్రిల్ 12 వరకు ఆన్లైన్లో గో-విజ్ఞాన పరీక్షను నిర్వహిస్తున్నట్లు గో సేవా విభాగం ఖమ్మం జిల్లా బాధ్యులు డాక్టర్ కడివెండి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. భారతీయ గోవుల వైజ్ఞానిక విశేషాలు, ప్రత్యేకతలు, ధార్మిక, వైదిక విజ్ఞానం, ఆరోగ్యం తదితర విషయాలపై ప్రభావం, ప్రపంచంలో నేటి ఆవశ్యకతల గురించి తెలుసుకొనుటకై ఈ పరీక్షలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ పరీక్షలో మాధ్యమిక తరగతుల నుండి విశ్వవిద్యాలయాల లో చదివిన విద్యార్థులు, యువకులు, మహిళలు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. భారతదేశంతో పాటు ఇతర దేశాలలో ఉన్న వారు కూడా ఈ పరీక్షలలో పాల్గొనవచ్చున్నారు. ఏప్రిల్ 12 వరకు జరిగే ఆన్లైన్ పరీక్షలో తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో, మల్టీఫుల్ ఛాయిస్తో 60 ప్రశ్నలలో ఉంటుందని తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రశంసాపత్రం ఉంటుందన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడంలో తెలంగాణ గో సేవా విభాగం తనవంతుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ పరీక్షలో చదువుకున్న ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆన్లైన్ పరీక్ష కొరకు జీవోయువిఐజివైఎన్.ఇన్ సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి చైతన్య కిషోర్, 650 గోవులు గల హెూమ్ శ్రీకృష్ణ గోశాలకు చెందిన ఆరుట్ల శ్రీరామ్, 450 గోవులు గల వెంకటేశ్వర గోశాలకు చెందిన కేస హనుమంతరావు, నవీన్, ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అవతార్ మెహర్ బాబా షష్టిపూర్తి ఉత్సవాలు

### నేడు రేపు స్వర్ణభారతి కళ్యాణ మండపంలో వేడుకలు

### ట్రస్ట్ చైర్మన్ ఆర్ రామచంద్రయ్య

**ఖమ్మం, ఏప్రిల్ 7(విజయం న్యూస్) :**

అవతార్ మెహర్ బాబా షష్టిపూర్తి ఉత్సవాలు ఏప్రిల్ 8 9 తేదీలలో స్వర్ణ భారతి కమ్మవారి కళ్యాణమండపం, ఖమ్మం నందు జరుగుచున్నవని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అవతార్ మెహర దివ్య, ప్రేమాశిస్సులు పొందాలని అవతార్ మెహర బాబా ట్రస్టు చైర్మన్ ఆర్ రామచంద్రయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్ట్ చైర్మన్ ఆర్ రామచంద్రయ్య మాట్లాడుతూ... భగవంతునిగా, మానవునిగా, ఆధ్యాత్మిక సాధకునిగా, ప్రభువుగా, భగవత్సేవకునిగా, అవతారునిగా అనేక పాత్రలలో ఆయాజీవితములను ఆదర్శప్రాయంగా జీవించారు. భగవంతుడు మాత్రమే సత్యమనీ, ప్రతి మానవుడు భగవంతుడేనని, కానీ ప్రతిమానవుడు అనుభవ పూర్వకంగా భగవంతుడు కావలసి యున్నదనీ, అందుకు మానవరూపంలో నున్న భగవంతుని ప్రేమించుట ద్వారా, మానవుడు భగవంతుడు కాగలడని, ప్రతి యుగంలోనూ అవతరిస్తూ వున్నది ఆ భగవంతుడేననీ, అవతారుడు కూడ ఒకడేననీ, లోకానికి సత్య ప్రేమ సందేశాలను యిచ్చారన్నారు. అవతారపురుషుడొక్కడే నన్న సత్యాన్ని ప్రపంచ మతాలన్నీ గ్రహించి-వర్తమాన యుగావతారుడైన మెహెర్ బాబాను ప్రేమిస్తున్నారన్నారు. మౌనంలోనే తన విశ్వ కార్యక్రమం ముగించుకొని 1969 జనవరి 31న మహానిర్యాణం పొందారన్నారు. ఈ ఉత్సవ కార్యక్రమమునకు జాతి, మత, కుల ప్రసక్తి లేకుండా దైవ ప్రేమికులందరూ పాల్గొని బ్రహ్మ, విష్ణు, శివుని అనుగ్రహం పొందిన అవతార్ మెహర్ బాబా దివ్య ప్రేమా శిష్యులు పొందాలని కోరారు. ఏప్రిల్ 8న ఉదయం 11:30గంటలకు మహారాష్ట్ర, అహ్మద్ నగర్ కు చెందిన అవతార్ మెహర్ బాబా అంతర్జాతీయ ట్రస్ట్ చైర్మన్ ఫెరమ్ రోజ్ మిస్త్రితో విలేకరుల సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ట్రస్ట్ కోశాధికారి బి. సీతారాం, ట్రస్ట్ కార్యదర్శి ఆర్. ఉమాదేవి, సభ్యులు వి. కోటేశ్వరావు, ఎల్. రవి, పి. జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

